క్లుప్తంగా

డివిజన్‌ సమస్యలు పరిష్కరించండి



జెడ్సీకి వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్‌ శ్రీదేవి

కుషాయిగూడ: డివిజన్‌ సమస్యలపై చర్లపల్లి కార్పొరేటర్‌ బొంతు శ్రీదేవి శనివారం ఎల్‌బీనగర్‌ జోనల్‌ కమిషనర్‌ హేమంత్‌కుమార్‌ పాటిల్‌ను కలిశారు. సాయినగర్‌ నుంచి డీమార్ట్‌ రోడ్డు శివసాయినగర్‌ మీదుగా బాక్స్‌డ్రైన్‌, స్ట్రీట్‌లైట్‌పోల్స్‌, కమ్యూనిటీహాల్స్‌ నిర్మాణం, సీసీరోడ్ల నిర్మాణాలతో పాటు శానిటేషన్‌ సిబ్బంది పెంపు అంశాలను జోనల్‌ కమిషనర్‌ దృష్టికి తీసుకెళ్లినట్లు కార్పొరేటర్‌ వివరించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్‌ డివిజన్‌ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.

ఒత్తిడిని అధిగమిస్తే ఉత్తమ ఫలితాలు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మోటివేషన్‌ స్పీకర్‌ వేణుకల్యాణ్‌

మల్లాపూర్‌: విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తే పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, మోటివేషన్‌ స్పీకర్‌ వేణుకల్యాణ్‌ అన్నారు. శనివారం మల్లాపూర్‌ వీఎన్‌ఆర్‌ గార్డెన్‌లో కెరియర్‌ పాయింట్‌, న్యూ చైతన్య గ్రూప్‌ ఆఫ్‌ కాలేజీ ఆధ్వర్యంలో ఉప్పల్‌ నియోజకవర్గంలోని ప్రైవేట్‌ పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు పరీక్షలపై సన్నద్ధం గురించి కూలకషంగా అవగాహన కల్పించారు. న్యూ చైతన్య గ్రూప్‌ ఆఫ్‌ కాలేజీ చైర్మన్‌ డాక్టర్‌ ఉదయభాస్కర్‌రావు, డైరెక్టర్స్‌ డాక్టర్‌ ప్రదీప్‌ తోటా, శ్యామ్‌గౌడ్‌, అనీల్‌ కుమార్‌, మౌనిక, అడ్మిన్‌, ప్రిన్సిపాల్‌ కట్ట సురేందర్‌, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌ శ్రీనివాస్‌రావు, నర్సింహ, శ్రీనివాస్‌, బుచ్చిరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



ఎడ్యుఫెయిర్‌లో పాల్గొన్న త్రిపుర

బోడుప్పల్‌: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచాలని సీఎస్‌ఐఆర్‌ ప్రిన్సిపాల్‌, సైంటిస్ట్‌ త్రిపుర అన్నారు. బోడుప్పల్‌ అకడమిక్‌ హైట్స్‌ పబ్లిక్‌స్కూల్‌లో శనివారం నిర్వహించిన ఎడ్యు ఫెయిర్‌ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు పుస్తకాల ద్వారా కాకుండా ఇలాంటి కార్యక్రమాలతో ఎంతో జ్ఞానం వస్తుందన్నారు. సృజనాత్మకత, నైపుణ్యంతో పాటు ప్రతిభను వెలికితీసేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. పాఠశాల టెక్నికల్‌ డైరెక్టర్‌ ఆఫ్‌ ఆపరేషన్స్‌ కౌశిక్‌రెడ్డి, ప్రిన్సిపాల్‌ నీలిమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

రామంతాపూర్‌: డివిజన్‌ కార్పొరేటర్‌ బండారు శ్రీవాణి వెంకట్‌రావు డివిజన్‌లో నెలకొన్న తాగునీటి సమస్యలపై శనివారం జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి వివరించారు. బాలకృష్ణనగర్‌, రామశంకర్‌నగర్‌, శ్రీనగర్‌ కాలనీలో నూతన యూజీటీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు. త్వరలోనే అధికారులతో సమీక్షించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వసతులు లేకుండానే ఫ్లాట్లు అప్పగించారు

ఆందోళన చేపట్టిన యజమానులు

రామంతాపూర్‌ : ఉప్పల్‌లో ఎన్‌ఎస్‌ఎల్‌ సంస్థలో ఫ్లాట్లు కొనుగోలు సమయంలో యజమానులకు ఇచ్చిన హామీల ప్రకారం వసతులు, మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదని, ఉప్పల్‌లోని ఎన్‌ఎస్‌ఎల్‌ కౌంటి కార్యాలయం వద్ద శనివారం ఫ్లాట్ల యజమానులు నిరసనకు దిగారు. వారు మాట్లాడుతూ.. మెయింటెన్స్‌ చార్జీలు వసూలు చేస్తున్నారే తప్పా.. వసతులు కల్పించడం లేదని వాపోయారు. ఫ్లాట్‌లలో భారీగా నీరు లీకేజీ అవుతుందని, 24 గంటల అంతస్తుల టవర్‌లో తాగునీరు కూడా సరిగ్గా రావడం లేదన్నారు. తక్షణమే ఎన్‌ఎస్‌ఎల్‌ యజామాన్యం జోక్యం చేసుకుని ఒప్పందంలోని నిబంధనల ప్రకారం ఇచ్చిన వసతులు కల్పించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఫ్లాట్ల యజమానులు రమణ, స్వప్న తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపునకు ఏర్పాట్లు

- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు
- వచ్చిన దరఖాస్తులు 69,872

ఉప్పల్‌: పేదోళ్ల ఇంటి కల నెరవేర్చదానికి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల కేటాయించిన సంగతి విధితమే. నియోజకవర్గ పరిధిలోని 10 డివిజన్ల వారీగా ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారిని ఇప్పటికే అధికారులు గుర్తించారు. ఉప్పల్‌ నియోజకవర్గ పరిధిలో దాదాపుగా 69,872 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు వివరించారు.

❖ చిలుకానగర్‌ డివిజన్‌ నుంచి 8,767, హబ్సిగూడ నుంచి 5,919, రామంతాపూర్‌ నుంచి 10,874, ఉప్పల్‌ డివిజన్‌ల నుంచి 9,316 దరఖాస్తులు వచ్చాయి. వాటిని పరిగణలోకి తీసుకుని డివిజన్ల వారీగా విచారణ చేపట్టారు.

ఒక్కో డివిజన్‌కు ఆరుగురు..

6 మంది సభ్యుల్లో ఒక్కో డివిజన్‌కు స్థానిక కార్పొరేటర్‌ చైర్మన్‌గా, జీహెచ్‌ఎంసీ నుంచి ఏఎంసీ, సూపరిండెంటెండ్‌ స్థాయి అధికారి కన్వీనర్‌గా, మిగిలిన వారు ఎస్సీ, బీసీ, స్థానికులను ఎంపిక చేసి వార్డు కమిటీలను ఏర్పాటు చేశారు. గత రెండ్రోజుల క్రితమే ట్రయల్‌రన్‌ ప్రారంభించారు. శుక్రవారం నుంచి వార్డు కమిటీలు డివిజన్ల వారీగా విచారణ ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.



ఉప్పల్‌లో సర్వే చేస్తున్న అధికారులు

వివరాల ఆధారంగా పరిశీలన..

ప్రజాపాలన దరఖాస్తులో ఇచ్చిన వివరాల ఆధారంగా ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన కొనసాగుతోంది. ముఖ్యంగా వారు ఇచ్చిన సెల్‌ఫోన్ల ద్వారా ముందుగా కాల్‌చేసి ఆ ఇంటికి వెళ్తారు.

కమిటీలకు దరఖాస్తుదారులు సహకరించాలి



వార్డు కమిటీలను సహకరించి అర్హులైన వారికి ఇళ్లు వచ్చేలా దరఖాస్తుదారులు సహకరించాలి. తప్పుడు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారం ఇచ్చి నిజమైన లబ్ధిదారులకు మేలు చేకూర్చాలి. 15 రోజుల్లో విచారణ పూర్తవుతుంది.

– అంజనేయులు, ఉప్పల్‌ డీసీ

ఆకట్టుకున్న తెలంగాణ ఆహారోత్సవం



పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ ప్రేమ్‌కుమార్‌

మల్కాజిగిరి: మౌలాలి ప్రశాంత్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఆహార ఉత్సవం ఆకట్టుకుంది. స్థానిక కార్పొరేటర్‌ ప్రేమ్‌కుమార్‌, ఎంఈవో సురేష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 40 స్టాల్స్‌ను విద్యార్థులు ఏర్పాటు చేశారు. తెలంగాణ సాంప్రదాయాలను తెలియజేస్తూ.. పౌష్టికారాహానికి సంబంధించిన ఆహారపదార్థాల గురించి వివరించారు. మానిటరింగ్‌ అధికారి రవీందర్‌రాజు, లక్ష్మి, సత్యమూర్తి, బాబు, బ్రహ్మయ్య, కిషోర్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్‌ కార్పొరేషన్‌ జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో ఆహార దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్‌ దొంతిరి హరిశంకర్‌ రెడ్డి హాజరై విద్యార్థులు తయారు చేసిన వివిధ వంటకాలు, ప్రాముఖ్యతలను గురించి అడిగి తెలుసుకున్నారు. కాలనీల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, శివరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్‌, ప్రైమరీ స్కూల్‌ ప్రదానోపాధ్యాయుడు అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్‌ హరిశంకర్‌రెడ్డి

ఆరోగ్యవంతమైన జీవితానికి ధ్యానం

ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు, అధ్యాపకులు సామూహిక ధ్యానం చేశారు. శనివారం విద్యార్థులకు ధ్యానం ప్రాముఖ్యత, ధ్యానం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. మానసిక ప్రశాంతత, జీవన ప్రమాణం, మెరుగైన ఆరోగ్యంతో పాటు పనిపై శ్రద్ధ ప్రశాంతత కలుగుతుందని, ధ్యానం చేసి ఏకాగ్రతను పెంచుకోవాలని పలువురు సూచనలు చేశారు.

– బోడుప్పల్‌, మల్లాపూర్‌, అల్వాల్‌ జోన్ల బృందం.



విద్యార్థులతో ధ్యానం చేస్తున్న ప్రిన్సిపాల్‌ సుమామీనన్‌



సామూహిక ధ్యానంలో పాల్గొన్న విద్యార్థులు



అల్వాల్‌ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో..

గణితానికి రామానుజన్‌ సేవలు చిరస్మరణీయం



సర్టిఫికెట్లను అందజేసిన కరస్పాండెంట్‌ సందీప్‌కుమార్‌

కాప్రా: జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఏఎస్‌రావునగర్‌ గౌతమ్‌ మోడల్‌ స్కూల్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఎస్సై రాములు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రిన్సిపాల్‌ శేషుకుమారి, వైస్‌ ప్రిన్సిపాల్‌ గీతాదేవి, క్యాంపస్‌ ఇన్‌చార్జి రాంబాబు, ప్రైమరీ ఇన్‌చార్జి శ్రీలత, ఉపాధ్యాయులు రాజేందర్‌ పాల్గొన్నారు.

భవానీనగర్‌ సహస్ర హైస్కూల్లో..

మల్లాపూర్‌: ప్రతి విద్యార్థి గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సహస్ర హైస్కూల్‌ కరస్పాండెంట్‌ కుంచం సందీప్‌కుమార్‌ విద్యార్థులకు సూచించారు. శనివారం మల్లాపూర్‌ భవానీనగర్‌ స్కూల్లో రామానుజ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మ్యాథ్స్‌ ఫెయిర్‌లో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ప్రిన్సిపాల్‌ వెంకట్‌నాగేష్‌, ఇన్‌చార్జిలు శాంత, అమీరా, షఫా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గౌతమ్‌ మోడల్‌ స్కూల్‌లో ఎస్సై రాములు

నిరంతర సాధనతో విజయాలు సొంతం

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్‌ కార్పొరేషన్‌ గ్లోబల్‌ ఇండియన్‌ ఇంటర్నేషనల్‌ స్కూల్‌లో శనివారం స్పోర్ట్స్‌డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాలలో అంతర్గత క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మహిళా బాక్సర్‌ నిఖత్‌ జరీన్‌ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ.. తాను అనుకున్న గోల్‌ సాధించడానికి నిరంతరం కృషిచేస్తున్నానని చెప్పారు. క్రీడలతో మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉంటారన్నారు. పాఠశాల చైర్మన్‌ మాగంటి నరసింహమూర్తి, ప్రిన్సిపాల్‌ రాధిక, వైస్‌ ప్రిన్సిపాల్‌ ప్రభాకర్‌, ఉప ప్రధానోపాధ్యాయురాలు కల్పన, కో– ఆర్డినేటర్‌ మాధవి, ఎస్తర్‌, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



క్రీడా జ్యోతి వెలిగిస్తున్న బాక్సర్‌ నిఖత్‌ జరీన్‌

కృతజ్ఞతలు



ఎమ్మెల్యేతో రేషన్‌ డీలర్లు

మల్కాజిగిరి: రేషన్‌ దుకాణ డీలర్ల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన మర్రి రాజశేఖర్‌రెడ్డిని మల్కాజిగిరి, ఉప్పల్‌ నియోజకవర్గ పరిధిలోని రేషన్‌డీలర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటి వరకు అసెంబ్లీలో రేషన్‌ డీలర్ల సమస్యలను ఏ ఎమ్మెల్యే కూడా కూలంకుశంగా ప్రస్తావించలేదని మర్రి ప్రస్తావించారన్నారు. ప్రభుత్వం తగిన న్యాయం చేస్తుందనే నమ్మకం ఉందన్నారు.

ఉద్యమకారుల సమస్యలు ప్రస్తావించండి



కోదండరాంకు వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నేతలు

మల్కాజిగిరి: రాష్ట్ర సాధనలో భాగమైన తొలి, మలిదశ ఉద్యమకారుల సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించాలని ఎమ్మెల్సీ కోదండరాంకు ఉద్యమకారుల జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. రామగిరి ప్రకాష్‌, కొత్త విద్యాసాగర్‌, నాగరాజులు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉద్యమకారులకు ఇంటిస్థలం కేటాయించడమే కాకుండా ఆరు గ్యారంటీల పథకంలో అవకాశం కల్పించాలని కోరుతూ మండలిలో ప్రస్తావించాలని కోరామన్నారు. కిరణ్‌ కుమార్‌రెడ్డి, యాదగిరియాదవ్‌, వినయ్‌, మధుసూదన్‌ పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ‘ఫీల్డ్‌ ట్రిప్‌’



మల్కాజిగిరి: మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్‌లో కృష్ణవేణి టాలెంట్‌ స్కూల్‌ చిన్నారులు శనివారం సందడి చేశారు. ఫీల్డ్‌ ట్రిప్‌లో భాగంగా చిన్నారులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఎస్సైలు గణేష్‌బాబు, కొండలు చిన్నారులకు పోలీస్‌స్టేషన్‌లో సీసీకెమెరా మానిటరింగ్‌ రూమ్‌, లాకప్‌, రిసెప్షన్‌, సెంట్రీ రూం చూపించారు. ఈవ్‌ టీజింగ్‌ ఫిర్యాదుపై వారికి వివరించారు.

ఘనంగా ఏపీ మాజీ సీఎం జన్మదిన వేడుకలు



ఆర్‌కెపురం జగదీశ్వర్‌గుప్తా ఆధ్వర్యంలో..

అల్వాల్‌: ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆర్‌కేపురంలో వైఎస్‌ఆర్‌సీపీ సిద్దిపేట అధ్యక్షుడు తడక జగదీశ్వర్‌గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం కేక్‌కట్‌ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. నాయకులు సుంకరి రమేష్‌, రవి, చంద్రారెడ్డి, కల్పనాదేవి, సుధారాణి, రమాదేవి పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీ..

గౌతంనగర్‌: ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్న జనహృదయ నేత వైఎస్‌.జగన్‌మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ గౌతంనగర్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. ‘నాన్న బాటలో అంటూ జగన్‌ మామయ్యకు శుభాకాంక్షలు’ అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు స్థానికంగా చర్చనీయాంశమైంది.



గౌతంనగర్‌లో శుభాకాంక్షలతో ఫ్లెక్సీ

చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను సందర్శించిన ఈటల

కుషాయిగూడ: చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఎంపీ ఈటల రాజేందర్‌ సందర్శించారు. 28న చర్లపల్లి రైల్వే టర్మినల్‌ ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. సికింద్రాబాద్‌, కాచిగూడ, నాంపల్లి రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతంలో రైల్వే టెర్మినల్‌ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోయిన రూ.500 కోట్లతో చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను పూర్తి చేసిందన్నారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌, కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా టెర్మినల్‌ను ప్రారంభించనున్నట్లు వివరించారు. మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్‌ఎస్‌ ప్రభాకర్‌, బేతి సుభాష్‌రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్‌ తాడూరి శ్రీనివాస్‌, బీజేపీ నాయకులు మర్రి మోహన్‌రెడ్డి, నాదం, లక్ష్మణ్‌గౌడ్‌, ఆనంద్‌గౌడ్‌ పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల పరిశీలన

మల్లాపూర్‌: నాచారం సాయినగర్‌లో తాగునీటి పైపులైన్‌ వేయిస్తామని నాచారం కార్పొరేటర్‌ శాంతి సాయిజెన్‌శేఖర్‌ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. గత 20 రోజులుగా తాగునీటి సరఫరాలో మురుగు సరఫరా అవుతుందని జలమండలి అధికారులు పలుచోట్లా పైపులైన్లను తవ్వి పరిశీలించారు. తాగునీటి సరఫరాలో కలుషిత నీరు సరఫరా కాకుండా నూతనంగా పైపులైన్‌ వేయాలని కాలనీవాసులు కార్పొరేటర్‌ను కోరారు. జలమండలి మేనేజర్‌ సిరాజుద్దీన్‌, స్థానిక నేతలు కట్టబుచ్చన్నగౌడ్‌, విఠల్‌యాదవ్‌, మధు తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్‌

విజబుల్‌ పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ



తనిఖీలు చేస్తున్న సీఐ గోవిందరెడ్డి

మేడిపల్లి: విజబుల్‌ పోలీసింగ్‌తో నేరాల నియంత్రణ సాధ్యమౌతుందని, మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి అన్నారు. శనివారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌ పరిధి బోడుప్పల్‌ మున్సిపల్‌ కార్పొరేషన్‌ పరిధిలో గౌతంనగర్‌, అంబేడ్కర్‌నగర్‌, దేవేందర్‌నగర్‌లో ఆకస్మిక తనిఖీలు చేశారు. పోలీసుల తనిఖీల్లో నెంబర్‌ ప్లేట్‌ లేని రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని, కొత్త వ్యక్తులు, అసాంఘీక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి వారి వివరాలను పోలీసులకు తెలిజేయాలన్నారు. సబ్‌ ఇన్‌స్పెక్టర్‌ క్రిష్ణయ్య, మేడిపల్లి పోలీస్‌ సిబ్బంది పాల్గొన్నారు.

మహాబోధి విద్యాలయలో సైన్స్‌, మ్యాథ్స్‌ ఎగ్జిబిషన్‌

అల్వాల్‌: విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌ వెన్నెల గద్దర్‌ అన్నారు. వెంకటాపురంలోని మహాబోధి విద్యాలయలో సైన్స్‌, మ్యాథ్స్‌పై ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వెన్నెల గద్దర్‌ హాజరై విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను తిలకించారు. ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి ఎగ్జిబిషన్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, వారి సృజనాత్మకతను నిదర్శనమన్నారు. ప్రిన్సిపాల్‌ భవానీ, అడ్మినిస్ట్రేటర్‌ రాము, ఉపాధ్యాయులు స్వాతి, మానస, శ్రీనివాస్‌, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రదర్శనను పరిశీలిస్తున్న వెన్నెల గద్దర్‌

ఘనంగా సెమీ క్రిస్మస్‌ వేడుకలు

కాప్రా: ఎల్లారెడ్డిగూడలోని ప్రత్యేక అవసరాలు కలిగిన అనురాగ్‌ స్కూల్‌లో శనివారం సెమీ క్రిస్మస్‌ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సౌత్‌ ఇండియన్‌ బ్యాంక్‌ చీఫ్‌ మేనేజర్‌ సుహా థామస్‌ హాజరై విద్యార్థులతో కలిసి కేక్‌ కట్‌ చేయించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా.. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అమ్రపాలి, ప్రసన్న పాల్గొన్నారు.

బోడుప్పల్‌: 10వ డివిజన్‌ పరిధిలోని మెక్‌డల్‌ కాలనీ కమ్యూనిటీహాల్‌లో సొంత నిధులతో కార్పొరేటర్‌ బొమ్మక్‌ సుగుణ బాలయ్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్‌ వేడుకలను నిర్వహించారు. కేక్‌కట్‌ చేసి అన్నదానం చేశారు.

కుషాయిగూడ: మీర్‌పేట్‌–హెచ్‌బీకాలనీ, చైతన్యనగర్‌ డబుల్‌బెడ్రూం ఇళ్ల వద్ద సెమీ క్రిస్మస్‌ వేడుకలు నిర్వహించారు. బీజేపీ నేత ముసుగంటి రాంప్రదీప్‌ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

మౌలాలి: సెయింట్‌ జాన్స్‌ హైస్కూల్‌లో క్రిస్మస్‌ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్‌ రేబాక మన్మోహన్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కేక్‌ కట్‌చేస్తున్న కార్పొరేటర్‌ సుగుణబాలయ్య



సెయింట్‌ జాన్స్‌ హైస్కూల్‌లో..



చైతన్యనగర్‌లో బీజేపీ నేత రాంప్రదీప్‌



అనురాగ్‌ స్కూల్‌లో సెమీ క్రిస్మస్‌ వేడుకలు